# ఉపవాసం మరియు అన్య భాషలు మాట్లాడటం



పరిశుద్ధ గ్రంథం యొక్క ప్రాథమిక సత్యాలు

**పాఠం -- 26**

# ఉపవాసం మరియు అన్య భాషలు మాట్లాడటం

ఈరోజు మనం ఉపవాసము మరియు అన్యభాషలు మాట్లాడటం గురించిన పాఠాన్ని పరిశీలించేలా, మొదటిగా, ఉపవాసం అనే అంశంపై పరిశీలిద్దాం. ఈ రోజుల్లో ప్రపంచ క్రైస్తవులు ఉపవాసం అనే పేరుతో నిర్వహించబడే కూటాలు, అనేక రకమైన ఉపవాస ప్రకటనలను మనం చూస్తున్నాం. ఒక పూట ఉపవాసం, ఒక రోజు ఉపవాసం, 3 రోజుల ఉపవాసం, 7 రోజుల ఉపవాసం, 21 రోజుల ఉపవాసం, 40 రోజుల ఉపవాసం ఇలాగ అనేక రకమైన ప్రకటనల ఉపవాస కూటాలను మనం చూస్తున్నాం.

- ✓పైన చెప్పినట్లు ఉపవాసం పాటించాలని పరిశుద్ధ గ్రంధం చెబుతుందా?
- ✓అసలు ఉపవాసం అంటే ఏమిటి?
- ✓ఉపవాసం ఉండటం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?
- ✓యేసు ఉపవాసం చేశారా?
- ✓శిష్యులు ఉపవాసం చేశారా?
- ✓ఉపవాసం అనేదాని నిజమైన అర్థం ఏమిటి?
- ✓ఉపవాసం గురించి పరిశుద్ధ గ్రంధం బోధించేది ఏమిటి?

అనే ఇటువంటి ప్రశ్నలతో దానిని వేదవచనాల ఆధారంగా వివరంగా పరిశీలిద్దాం.

## ఉపవాసం అంటే ఏమిటి?

**యోనా 3 : 5 – 8**

**5 నీనెవె పట్టణపు వారు దేవుని యందు విశ్వాసముంచి ఉపవాస దినము**

**చాటించి, ఘనులేమి అల్పులేమి అందరును గోనె పట్ట కట్టుకొనిరి.**
**౬ ఆ సంగతి నీనెవె రాజునకు వినబడినప్పుడు అతడును తన సింహాసనము మీద నుండి దిగి, తన రాజవస్త్రములు తీసివేసి గోనెపట్ట కట్టుకొని బూడిదెలో కూర్చుండెను. ...**

పాత నిబంధన కాలంలో ఉపవాసం అంటే, గోనెపట్ట ధరించి, తలపై ధూళి వేసుకొని, బూడిదలో కూర్చొని, పై వస్త్రాలను తీసివేసి, తినకుండా, నీళ్లు త్రాగకుండా ఉపవాసం ఉంటారు. ఈ విధంగా, తమను తాము కష్టపెట్టుకుంటూ, తమ క్రియల ద్వారా ఉపవాసం ఉండేవారు. ఈ ఉపవాసం ధర్మశాస్త్ర కాలపు ఉపవాసము.

## ఉపవాసం ఉన్న ఉద్దేశ్యాలు

**యెషయా 58 : 4**

**మీరు కలహపడుచు వివాదము చేయుచు అన్యాయముగా గుద్దులాడుచు ఉపవాసముందురు మీ కంఠధ్వని పరమున వినబడునట్లుగా మీరిప్పుడు ఉపవాసముండరు.**

కలహమునకు, వివాదమునకు ఇతరులను శిక్షించడానికీ, పగ తీర్చుకోవడానికీ ఉపవాసం ఉంటారు. స్వలాభం కోసం పేదలపై అబద్ధపు నేరాలు మోపి చంపడానికీ ఉపవాసం ఉంటారు (**1 రాజులు 21:9-14**). చనిపోయిన వారి కోసం ఉపవాసం (**1 సమూయేలు 31:13; 1 దినవృత్తాంతములు 10:12; 2 సమూయేలు 1:12**). ఇవి సాంప్రదాయ ఉపవాసాలు. ఈ విధంగా, పాత నిబంధన కాలంలో అనేక రకాలుగా ఉపవాసం ఉండేవారు. కొందరు ఉపవాసం అనే పేరుతో తన స్వలాభం కోసం, ఇతరులపై పగ తీర్చుకోవడం కోసం ఉపవాసం అని చెప్పి ప్రసిద్ధి చెందుతున్నారు. ఇవి నేడు దేవుడు కోరుకునే విషయం కాదు. ఇటువంటి

ఉపవాసం దేవునికి ఇష్టం లేదు. ఇంకా పాపక్షమాపణ కోసం ఉపవాసం ఉండేవారు (**1 సమూయేలు 7:6; నెహెమ్యా 1:4-7; 9:1-3; దానియేలు 9:3-10; యోవేలు 2:12-13; యోనా 3:5-9**). ఇవన్నీ ధర్మశాస్త్రం మీద ఆధారపడిన ఉపవాసాలు. ఇవి నీడగా ఉన్నాయి. నీడ వంటి ఉపవాసం యొక్క ఉద్దేశ్యం పోయి దేవుడు వాటిని అసహ్యించుకుంటున్నాడని పరిశుద్ధ గ్రంధం చెబుతోంది. అలాగైతే నిజమైన ఉపవాసం ఏమిటి అనేదానిని, దేవుడు కోరుకునే ఉపవాసం ఏది అనేదానిని వివరంగా చూద్దాం.

## దేవుడు ఇష్టపడని ఉపవాసం

**యెషయా 58 : 3 – 5**

**3 మేము ఉపవాసముండగా నీవెందుకు చూడవు? మేము మా ప్రాణములను ఆయాసపరచుకొనగా నీవెందుకు లక్ష్యపెట్టవు? అని అందురు మీ ఉపవాసదినమున మీరు మీ వ్యాపారము చేయుదురు. మీ పనివారి చేత కఠినమైనపని చేయించుదురు**

**4 మీరు కలహపడుచు వివాదము చేయుచు అన్యాయముగా గుద్దులాడుచు ఉపవాసముందురు మీ కంఠధ్వని పరమున వినబడునట్లుగా మీరిప్పుడు ఉపవాసముండరు.**

**5 అట్టి ఉపవాసము నాకనుకూలమా? మనష్యుడు తన ప్రాణమును బాధపరచుకొనవలసిన దినము అట్టిదేనా? ఒకడు జమ్మువలె తలవంచుకొని గోనెపట్ట కట్టుకొని బూడిదె పరచుకొని కూర్చుండుట ఉపవాసమా? అట్టి ఉపవాసము యెహోవాకు ప్రీతికరమని మీరను కొందురా?**

ఉపవాసం అంటే, తనను తాను త్యాగం చేసుకోవడం. దానిని వ్యక్తపరచడానికి తినకుండా, త్రాగకుండా ఉండి దానిని వ్యక్తపరిచారు. కానీ, ఈ ఉపవాసం యొక్క ఉద్దేశ్యం తప్పిపోయింది. కాబట్టి, దేవుడు దానిని

అసహ్యించుకుంటున్నాడు. వారు మేము ఉపవాసం ఉన్నప్పుడు నీవు మమ్మల్ని ఎందుకు చూడటం లేదు? నీవు ఎందుకు ఏమీ తెలియని వానిలా ఉన్నావు? అని అడిగినప్పుడు, వారిని గురించి దేవుడు చెప్పేది ఏంటంటే, మీరు మీ స్వంత అవసరాల కోసం మీ ఇష్టం నెరవేరాలని ఉపవాసం అని చెప్పుకుంటూ ప్రవర్తిస్తున్నారు. ఎలా ప్రవర్తిస్తున్నారంటే, మీ శరీరాలను మీరు అణచుకొని, గోనెపట్ట కట్టుకుని, బూడిదలో కూర్చొని, కలహానికి వివాదానికి ఇతరులను కష్టపెట్టడానికీ మీరు ఉపవాసం ఉండటం నాకు ఇష్టమైన ఉపవాస దినంగా ఉంటుందా? దీనినా యెహోవాకు ఇష్టమైన ఉపవాసం అని చెబుతున్నారు? కాబట్టి, దేవుడు ఈ ఉపవాసాన్ని అసహ్యించుకుంటున్నాడు.

## పాత ఉపవాస పద్ధతి తీసివేయబడుట

పాత నిబంధన కాలపు ఉపవాసం ఎలాగంటే, గోనెపట్ట ధరించి, తలపై ధూళి వేసుకొని, బూడిదలో కూర్చొని, పై వస్త్రాలను తీసివేసి, తినకుండా, నీళ్లు త్రాగకుండా ఉపవాసం ఉండేవారు. ఈ విధంగా, తమను తాము కష్టపెట్టుకుంటూ, తమ క్రియల ద్వారా ఉపవాసం ఉండేవారు. ఈ ఉపవాసం ధర్మశాస్త్ర కాలపు ఉపవాసము. కానీ, ఈ ధర్మశాస్త్ర క్రియల ద్వారా తన శరీరాలను అణచి కష్టపెట్టినా, ఎవడూ నీతిమంతుడు కాలేడు **(గలతీయులకు 2:16)**. కాబట్టి, ప్రేమ నియమం ప్రకారం కృప ద్వారానే నీతిమంతులుగా తీర్చబడుతున్నాం **(రోమీయులకు 3:24)**. కాబట్టి, పాత నిబంధన ధర్మశాస్త్రాన్ని ఎవరి వల్లా పాటించడం సాధ్యం కాకుండా పోయినందున, కొత్త నిబంధన ద్వారా దేవుడు తన ప్రణాళికను నెరవేర్చడానికి చిత్తం కలిగి, తన అద్వితీయ కుమారుని పంపి, ధర్మశాస్త్రాన్ని పూర్తిగా నెరవేర్చి, ధర్మశాస్త్రానికి ముగింపు పలికాడు

(**రోమీయులకు 10:4**). కాబట్టి, పాత నిబంధన ప్రకారం శరీరాన్ని కష్టపెట్టి ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు అనే విషయాన్ని యెషయా ప్రవక్త ద్వారా ముందే ప్రవచించాడు. దీనిని, యేసు తన పరిచర్య దినాల్లో మాదిరిగా నెరవేర్చారు.

## యేసు ఉపవాసం చేశారా?

### మత్తయి 4 : 2

### నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా

యేసు బాప్తిస్మం పొంది పరిచర్య ప్రారంభించే ముందు అరణ్యంలో యేసు రాత్రింబగళ్లు 40 రోజులు ఉపవాసం ఉన్నట్లు చెప్పబడింది. కానీ, **మార్కు 1:12-13** మరియు **లూకా 4:1-2** వచనాల్లో ఆయన అరణ్యంలో ఉన్నారు. అప్పుడు ఆయన ఆకలిగొన్నారు అని చెప్పబడింది. యేసు బాప్తిస్మం తీసుకొని ఒడ్డుకు వచ్చినప్పుడు, పరిశుద్ధాత్మ ప్రేరణతో అరణ్యానికి వెళ్లారు. అక్కడ ఆయన లేఖనాలలో తన గురించి రాయబడిన వాటిని పరిశీలిస్తూ ఉన్నారు (**లూకా 24:44-46**). ఆయన ఎలా గ్రంథాలను పరిశీలిస్తూ ఉన్నారని చెప్పవచ్చు అంటే, యేసు సాతాను ద్వారా శోధింపబడినప్పుడు, ఆ శోధనలో, వచనం ద్వారా వానిని జయించినట్లు మనం చూస్తాం. ఈ విధంగా, లేఖనాలని పరిశీలిస్తున్న ఆసక్తితో, ఆయన ఆహారం తినడం కంటే, లేఖన పరిశోధనలో ఉత్సాహంగా కనిపించారని చూస్తాం.

**మత్తయి 6:25** ప్రకారం ఆహారం కంటే జీవమే ముఖ్యం అనే వచనం ఆధారంగా, ఆయన తన జీవాన్ని ఇచ్చి, లోక ప్రజల జీవాలను విమోచించడానికి వచ్చినవారు, దేవుని ఇష్టాన్ని, ఆయన నెరవేర్చవలసిన

దానిని గురించి పరిశోధించినందున, ఆయన శరీర ఆహారానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా, ఆ పరిశోధన ముగిసినప్పుడు, ఆయనకు ఆకలి అయినట్లు గుర్తించారు. ఇంకా, ఆయన తినలేదు త్రాగలేదు కనుక, యేసు ఉపవాసం ఉన్నారని చెప్పబడింది. కానీ, యేసు మనం అనుకున్నట్లు ఉపవాసం ఉండలేదు.

## ఉపవాసం ఉంటేనే దెయ్యం వెళ్తుందా?

### మత్తయి 17 : 21

**నీ శిష్యుల యొద్దకు వానిని తీసికొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచలేకపోయిరని చెప్పెను.**

**Howbeit this kind goeth not out but by prayer and fasting.**

దెయ్యం వెళ్లగొట్టడానికి ఉపవాసం అవసరం లేదు. ఈ వచనంలో ఈ జాతి దెయ్యాలు ప్రార్థన వల్ల, ఉపవాసం వల్ల తప్ప వేరే ఏ విధంగానూ వెళ్లవు అని చెప్పబడింది. కానీ ఈ వచనం మూల భాషలో లేదు అని చెప్పబడింది. ఇవి తెలుగు ఏ అనువాదంలో లేనేలేదు, కానీ KJV ఇంగ్లీష్ అనువాదంలో ఉన్నాయి. ఇంకా, యేసు దెయ్యాలను వెళ్లగొట్టినప్పుడు, ఆయన ఉపవాసం ఉన్నట్లు పరిశుద్ధ గ్రంథం చెప్పలేదు. దానికి అవసరము లేదు. కానీ, ఈ ఆంగ్ల వచనాన్ని పట్టుకొని నేటి క్రైస్తవులు ఉపవాసం అని చెప్పి దెయ్యాలను వెళ్లగొడుతున్నట్లు చెబుతున్నారు. ఈ క్రియను పరిశుద్ధ గ్రంథం అంగీకరించదు. కాబట్టి, దెయ్యాలను వెళ్లగొట్టడానికి ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు.

## శిష్యులు ఉపవాసం చేశారా?

### మార్కు 2 : 18 - 20

**18 యోహాను శిష్యులును పరిసయ్యులును ఉపవాసము చేయుట కద్దు. వారు వచ్చి యోహాను శిష్యులును పరిసయ్యుల శిష్యులును ఉపవాసము చేయుదురు గాని నీ శిష్యులు ఉపవాసము చేయరు; దీనికి హేతువేమని ఆయన నడుగగా**
**19 యేసు పెండ్లికుమారుడు తమతో కూడ ఉన్న కాలమున పెండ్లి ఇంటివారు ఉపవాసము చేయదగునా? పెండ్లికుమారుడు తమతో కూడ ఉన్నంతకాలము ఉపవాసము చేయదగదు గాని**
**20 పెండ్లికుమారుడు వారి యొద్ద నుండి కొనిపోబడు దినములు వచ్చును; ఆ దినముల లోనే వారుపవాసము చేతురు.**

పరిసయ్యులును శాస్త్రులును యేసు వద్దకు వచ్చి, బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు, పరిసయ్యుల శిష్యులు ఉపవాసం చేస్తున్నారు. మీ శిష్యులు ఉపవాసం చేయడం లేదా? అని ఆయనను అడగగా, ఆయన పెళ్లికుమారుడు వారితో ఉన్నప్పుడు పెళ్లికుమారుని స్నేహితులు ఉపవాసం చేయరు, పెళ్లికుమారుడు కొనిపోబడు దినాలు వస్తాయి, అప్పుడు వారు ఉపవాసం ఉంటారు అన్నారు. అలాగైతే యేసు చెప్పిన ఉపవాసం అక్షరార్థమైన ఉపవాసం కాదు. ఆయన వేరే ఏదో ఒక దాని గురించి ఇక్కడ పేర్కొంటున్నారు.

పెళ్లికుమారుడైన యేసు కొనిపోబడు దినాలు వస్తాయి అనేది దేనిని సూచిస్తుంది అంటే, పెళ్లికుమారుడైన యేసు మరణించి, పునరుత్థానుడై పరలోకానికి వెళ్లడాన్నే పెళ్లికుమారుడు కొనిపోబడే దినాలు వస్తాయి అని సూచిస్తోంది. అప్పుడు ఉపవాసం ఉంటారు అనేది, యేసు పరలోకానికి వెళ్లిన తర్వాత, దేవుడు వాగ్దానం చేసిన పరిశుద్ధాత్మను పంపిస్తారు. ఆ రోజు నుండి శిష్యులు దేవుడు కోరుకునే ఉపవాసాన్ని చేస్తారు అనేదానిని సూచిస్తోంది.

దీనిని గురించే ఆ దినాల్లో ఉపవాసం ఉంటారని యేసు చెప్పారు. **మత్తయి 6:16-17** లో మనుషులు చూసేలా ఉపవాసం చేయకుండా, రహస్యమందున్న తండ్రి చూసేలా ఉపవాసం చేయమని చెప్పారు. కానీ, పైన చెప్పిన వచనంలో మీ శిష్యులు ఉపవాసం చేయడం లేదే అని ఇక్కడ చెప్పబడింది. కాబట్టి, యేసు ధర్మశాస్త్ర ఉపవాసం గురించి చెప్పకుండా, దేవుడు కోరుకునే ఉపవాసం చేయమని చెప్పారు. కాబట్టి, వారు చేసేటట్లు మీరు చేయకండి అని మనకు చెప్పారు. ఇప్పుడు మనం దేవునికి అనుకూలమైన ఉపవాసం ఏది? అనేదానిని చూద్దాం.

## ➡ దేవునికి అనుకూలమైన ఉపవాసం ఏది?

**యెషయా 58 : 6 – 7**

**6 దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడిన వారిని విడిపించుటయు ప్రతి కాడిని విరుగగొట్టుటయు నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా?**

**7 నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు నీ రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుటయు దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు**

**8 వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము? ...**

దేవునికి అనుకూలమైన ఉపవాసం అంటే, దుర్మార్గులు కట్టిన కట్లను విప్పడం, కాడిలో చిక్కుకున్న వారిని విడదీయడం, బాధించబడిన వారిని విడిపించడం, అన్ని కాడిలను విరుగగొట్టడం, ఆకలి ఉన్నవానికి ఆహారాన్ని పంచుకోవడం, దిక్కుమాలిన బీదలను చేర్చుకోవడం, వస్త్రహీనుని చూస్తే వస్త్రం ఇవ్వడం, స్వజనులకు ముఖం చాటు చేసుకోకుండా ఉండటమే

దేవునికి అనుకూలమైన ఉపవాసం. ఇవి ఒక ప్రవచనం. కనుక, ఈ ఉపవాసం అక్షరార్థంగా ఏదీ చెప్పలేదు. ఇవన్నీ ఏదో ఒక ఆత్మీయ అర్థాన్ని ఇస్తున్నాయి. కాబట్టి, మనం **1 కొరింథీయులకు 2:11-13** ప్రకారం ఆత్మీయుడు ఆత్మీయ విషయాలతో పోల్చి చూపిస్తాడు. కాబట్టి, మనం ఈ వచనం ఆధారంగా దేవునికి అనుకూలమైన ఉపవాసం ఏమిటి? అనేదానిని వివరంగా చూద్దాం.

## దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుట

దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుట అంటే, ఆరోగ్యకరమైన ఉపదేశాన్ని వదిలి వంచకుని తంత్రమైన, అబద్ధపు ఉపదేశమైన నరక బోధన, చనిపోయిన మనిషి ఆత్మగా తిరుగుతాడని చెప్పే ఆత్మ చావదు అనే బోధన, అద్వితీయ సత్యదేవుడిని ఆయన కుమారుడిని వదిలేసి ముగ్గురూ ఒక్కటే, ఒక్కరే ముగ్గురు అనే త్రిత్వ బోధన. ఇటువంటి అనేక సత్య వేదానికి విరుద్ధమైన అబద్ధ బోధనల ద్వారా ప్రజలను భయపెట్టి, తనకు బానిసలుగా చేసి, కట్టబడిన స్థితిలో ఉన్న ప్రజలను, సత్యం ద్వారా విడుదల చేయడమే, దుర్మార్గులు కట్టిన కట్లను విప్పడము. **ఎఫెసీయులకు 2:1-10** ప్రకారం బానిసత్వంలో ఉన్న మనల్ని కృప చేత విశ్వాసం ద్వారా రక్షించారు. ఇది దేవుని వరము. ఇటువంటి అక్రమాలలో కట్టబడిన వారిని విడిపించేలా, మనల్ని ముందుగానే సిద్ధపరిచారు. ఈ విధంగా, శత్రువు వంచక బోధనల ద్వారా కట్టబడిన స్థితి నుండి విడిపించడమే దుర్మార్గులు కట్టిన కట్లను విప్పడం అనబడుతుంది.

## కాడిమాను మోకులు తీయుట

కాడిమాను మోకులు తీయుట అంటే, కాడి అనేది ఎద్దు పైన ఉంచబడే ఒక కర్ర. దీనివల్ల అవి స్వతంత్రంగా పనిచేయలేవు. ఈ కర్ర, ప్రజల

పైన ఉంచబడిన కాడి వంటి ధర్మశాస్త్ర ఆజ్ఞలను మోయడానికి శరీరాన్ని కష్టపెట్టి, ఉపవాసం వంటి ఆచారాలను పాటించమని చెప్పి, దశమ భాగం, కానుకలు వంటి కాడితో కట్టబడిన వారే, ప్రయాసపడి భారము మోయుచున్న వారు. మీరు నా వద్దకు రండి, నేను మీకు విశ్రాంతిని ఇస్తాను. మీ భారాలను నా దగ్గర ఉంచండి, నా కాడిని ఎత్తుకోండి. నా కాడి సులువుగాను, నా భారం తేలికగాను ఉంటుంది (**మత్తయి 11:28-30**) అని యేసు చెప్పారు. ఆయన కాడి వంటి బోధనలైన సత్యాన్ని మనం అంగీకరించడం, అవి తేలికగా ఉంటాయి. కపట బోధకుల ద్వారా మోపబడిన కాడిని క్రీస్తు సత్యం ద్వారా విడదీయాలి. ధర్మశాస్త్రం ద్వారా ప్రజలపై ఎక్కించబడిన ఆ కాడిని యేసు సిలువలో విరుగగొట్టారు. అలాగే యేసు నిజమైన బోధనలను అంగీకరించిన మనం, స్వార్థ కపట బోధనల ద్వారా మనుషులపై ఎక్కించబడిన కాడిలను విడదీయడమే, కాడి మోకులను విడదీయడం అవుతుంది.

## బాధించబడినవారిని విడిపించుట

బాధించబడినవారిని విడిపించుట అంటే, తప్పుడు బోధనల ద్వారా ప్రజలను భయపెట్టి, తనవశం చేసుకొని, స్వార్థ తప్పుడు బోధనల ద్వారా బాధించబడుతున్న ప్రజలను విడిపించడానికి, సత్యము వల్ల కలిగే విడుదలనూ, దేవుని ప్రేమను, కనికరాన్ని వివరించి చెప్పి, దీనుల యందు శ్రద్ధ గలవాడు ధన్యుడు అని పరిశుద్ధ గ్రంథం చెబుతోంది (**కీర్తనలు 41:1-2**). ఈ విధంగా, దీనుల యందు శ్రద్ధ కలిగి ఉండి, శత్రువు చేతి నుండి వారిని విడిపించి రక్షించేవారు శత్రువు చేతికి అప్పగించబడరు. ఇదే బాధించబడినవారిని విడిపించడం అనబడుతుంది.

## ప్రతి కాడిని విరుగగొట్టుట

ప్రతి కాడిని విరుగగొట్టుట అంటే, తప్పుడు బోధనల ద్వారా ప్రజలపై

మోపబడిన కాడి వంటి వాటిని మోస్తూ వేదన చెందే ప్రజలను చూసి ఊరుకోకుండా, వారిపై మోపబడిన కాడి వంటి భారమైన అన్ని బరువులను, క్రీస్తు సత్య సువార్త ద్వారా త్రొక్కివేయడమే అవుతుంది. ఎన్ని ఆజ్ఞల ప్రకారం నడుచుకుంటూ వచ్చినా, పాప భారమైన బానిసత్వపు కాడిని మోస్తున్న వారిని, స్వతంత్ర నియమమైన సత్య వచనం ద్వారా వాటిని జయించి, సత్య నియమము ద్వారా అన్ని కాడిలను విరుగగొట్టడము (**ఎఫెసీయులకు 2:14-22**). ఈ స్వతంత్ర నియమం ద్వారా దేనికీ బానిసలుగా ఉండకుండా విడిపించబడిన వారయ్యారు. ఇదే ప్రతి

## ఆకలిగొన్నవారికి ఆహారం పెట్టుట

ఆకలిగొన్నవారికి ఆహారాన్ని పంచుకోవడం అంటే, అక్రమం ద్వారా కట్టబడి, అన్ని కాడిల ద్వారా మోపబడి, వీటి ద్వారా బాధించబడే వారి అన్ని కాడి వంటి భారాలను సత్య వచనం ద్వారా విరుగగొట్టబడిన వారికి కలిగిన సత్య వచనం పై ఉన్న ఆకలిని ఆహారమైన సత్య బోధనల ద్వారా తీర్చేవారిగా ఉండటమే, ఆకలిగొన్నవానికి ఆహారం పెట్టడాన్ని ఇక్కడ గుర్తిస్తుంది. ఆత్మీయ ఆకలి అయిన దేవుని గురించి తెలుసుకోవాలనే వాంఛ మరియు మనిషిని గురించిన దేవుని ప్రణాళికలను వచనాల ద్వారా వివరించి చూపి, వారికి ఉన్న ఆత్మీయ ఆకలిని తీర్చడమే, ఆకలిగొన్నవారికి నీ ఆహారాన్ని పంచుకోవడం అవుతుంది.

## దిక్కుమాలిన బీదలను యింట చేర్చుకొనుట

దిక్కుమాలిన బీదలను ఇంట్లో చేర్చుకోవడం అంటే, అక్రమపు కట్లు అయిన తప్పుడు బోధనలైన దశమ భాగం, కానుకలు, ఉపవాసం వంటి వాటి ద్వారా బాధించబడిన వారి కాడిలు, సత్యవచనం ద్వారా

విరుగగొట్టబడినందువల్ల, దానివల్ల సత్యంపై ఆకలి కలిగి, సత్యం తెలుసుకొని, ఆకలి తీర్చబడినందువల్ల, తన పాత సంస్థల వారి ద్వారా సత్యం నిమిత్తం చిన్నచూపు చూడబడి వెళ్లగొట్టబడినప్పుడు, తమతో సత్యం అనే ఇంట్లో ఒక భాగంగా చేర్చుకొని, తన సోదరుడు అని వారికి తెలియజేసి, వెళ్లగొట్టబడిన వారిని ఇంట్లో చేర్చుకోవడము. ఈ వెళ్లగొట్టబడిన దీనులను చూసి, యెహోవా చెప్పేది ఏంటంటే, యెహోవా న్యాయాన్ని అనుసరించే వారలారా, ఆయనను వెదకండి, నీతిని వెదకండి, వినయాన్ని వెదకండి అని, ఇంకా వీరిని చూసి భయపడకుము చిన్నమంద అని చెబుతున్నారు (**జెఫన్యా 2:3; లూకా 12:32**). కాబట్టి, సత్యం నిమిత్తం అసత్య మార్గం వారి ద్వారా వెళ్లగొట్టబడిన వారిని, సత్య మార్గస్థులు తమతో చేర్చుకోవాలి. ఇదే వెళ్లగొట్టబడిన దీనులను ఇంట్లో చేర్చుకోవడం అవుతుంది.

## వస్త్రహీనుడికి వస్త్రం ఇచ్చుట

వస్త్రహీనుడిని చూస్తే వస్త్రం ఇవ్వటం అంటే, సత్య వచనం నిమిత్తం వెళ్లగొట్టబడిన వారిని ఇల్లయిన సంఘంలో చేర్చుకొని, వారికి వస్త్రమైన క్రీస్తును ధరించుకొనే బాప్తిస్మ నిబంధనను పాటించేలా, వారిని నడిపించాలి (**గలతీయులకు 3:27; యెషయా 61:10**). ఈ విధంగా, బాప్తిస్మంలో యేసును వస్త్రంగా ధరించుకుంటారు. దీనినే వస్త్రహీనుడిని చూస్తే వస్త్రం ఇవ్వు అని పరిశుద్ధ గ్రంథం చెప్పడంలోని ఆత్మీయ అర్థం.

## రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుట

రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుట అంటే, సత్యం నిమిత్తం సంస్థల ద్వారా వెళ్లగొట్టబడిన వారిని విశ్వాస గృహంలో చేర్చుకున్న తర్వాత అతనికి బాప్తిస్మ నిబంధన వస్త్రమైన బాప్తిస్మాన్ని పొందిన వారు,

క్రీస్తు శరీరంలో ఒక భాగంగా మారుతారు. ఈ విధంగా, క్రీస్తు శరీరంలో భాగంగా మారిన వారు అందరూ **ఫిలిప్పీయులకు 2:1-5** ప్రకారం ఏకమనస్సు కలిగి, ఒకే విషయాన్ని ఆలోచించి వినయంతో ఒకరినొకరు ఎక్కువగా ఎంచి, ప్రతివాడు తన సొంత కార్యములను మాత్రమే కాక ఇతరుల కార్యములను కూడా చూడవలెను అని చెప్పబడినట్లు, క్రీస్తు మనస్సు నుండి ఒకరికొకరు రహస్యంగా ఉండకూడదు అనేదే, స్వజనులకు నిన్ను నీవు దాచుకోకు అని చెప్పబడిన దాని అర్థం. ఈ విధంగా, మనలో ప్రతి ఒక్కరూ క్రీస్తు శరీరముగాను, వేర్వేరు అవయవములుగాను ఉన్నాము (**1 కొరింథీయులకు 12:27**). ఈ విధంగా, దైవవచనం ద్వారా ఉపదేశించబడిన వారమైన మనం ఒకరి భారము ఒకరు మోసి, ఈ విధంగా క్రీస్తు నియమాలను నెరవేర్చాలి (**గలతీయులకు 6:2**). ఇదే దేవునికి తగిన స్వజనులకు ముఖము దాచుకోకుండా ఉండటము.

## దేవునికి అనుకూలమైన ఉపవాసం

ఆరోగ్యకరమైన ఉపదేశాన్ని తెలుసుకోవడానికి ఇష్టపడకుండా, అక్రమ బోధనలైన నరక బోధనలను చెప్పి, దేవునిని కఠినమైన వానిగా చిత్రించి, కలకాలం మనుషులను అగ్నిలో వేసి వేధిస్తాడని భయపెట్టి, ప్రేమగల దేవునిని ప్రేమతో అనుసరించనివ్వకుండా, ప్రజలను భయపెట్టి దేవునిని కఠినమైన వానిగా చిత్రించే, అక్రమపు కట్ల నుండి విప్పడం, దశమ భాగం, కానుకలు, శరీరాన్ని కష్టపెట్టే ఉపవాసం వంటి భారమైన కాడిలను విడదీసి, తప్పుడు బోధనల ద్వారా బానిసలుగా చేసి, బాధించబడిన వారిని విడిపించి, అన్ని భారమైన తప్పుడు బోధనలైన ప్రతి కాడిని విరిచి వేసి, సత్యం పట్ల ఆకలి ఉన్న వారికి, నిజమైన సత్యాన్ని చెప్పి, ఈ సత్యం నిమిత్తం అసత్యం ద్వారా వెళ్లగొట్టబడిన దీనులను విశ్వాస గృహంలో చేర్చుకొని, వారికి వస్త్రమైన యేసును ధరించుకొనే బాప్తిస్మంలో నడిపించి, వారిని తన

సహోదరులుగా చేర్చుకొని ఒకే శరీరపు అవయవముగా చేసి, వారికి తనను తాను దాచుకోకుండా ఉండటమే దేవునికి అనుకూలమైన ఉపవాసం. ఇటువంటి దేవుడు కోరుకునే ఉపవాసాన్ని యేసు తన పరిచర్య దినాల్లో చేసి నెరవేర్చి, ధర్మశాస్త్రపు కట్లను తెంపి, ప్రేమ నియమమైన సువార్త ద్వారా వాటి నుండి విడిపించి, దేవునితో చేరే భాగ్యాన్ని ఇచ్చి ప్రేమించడం వలె, మనం కూడా యేసు మనస్సుతో ప్రేమలో నడుచుకుంటూ, ఉత్తమ పరిచర్య అయిన దేవునికి అనుకూలమైన ఉపవాసం చేసేలా దేవుడే మనలో ప్రతి ఒక్కరికి కృప అనుగ్రహించును గాక!

## అన్యభాష

ఇప్పుడు మనం అన్యభాష అనే అంశంపై పరిశీలించేలా,

- ✓అన్యభాష అంటే ఏమిటి?
- ✓మొదటిగా అన్యభాష ఎక్కడ మాట్లాడబడింది?
- ✓అన్యభాష ఎందుకోసం ఇవ్వబడింది?
- ✓అన్యభాష దేవుడు ఇచ్చిన వరమా?
- ✓అన్యభాష దేవునితో మాట్లాడుతుందా?
- ✓అన్యభాష ఎవరికి సూచన?
- ✓అన్యభాష ఈ రోజుల్లో పని చేస్తోందా?
- ✓నేడు మాట్లాడబడేది అన్యభాషేనా?
- ✓నేడు అన్యభాష మాట్లాడాలా?

ఇటువంటి ప్రశ్నలతో అన్యభాష గురించి పరిశుద్ధ గ్రంథం ఏమి చెబుతుందో వివరంగా పరిశీలిద్దాం.

(ప్రియమైన వారులారా ఇక్కడ అర్థం లేని పదాలు మాట్లాడటాన్ని అన్య

భాష అని పేర్కొనలేము కనుక, అవి వాగుడు అని చెప్పబడ్డాయి. తప్పుగా అనుకోవద్దు, క్షమించండి).

## అన్యభాష అంటే ఏమిటి?

**1 కొరింథీయులకు 14 : 10**

**లోకమందు ఎన్నో విధములగు భాషలున్నను వాటిలో ఒకటైనను స్పష్టము కానిదై యుండదు.**

అన్య భాష అంటే, ఒకరికి మాతృభాష కాని ఇతర భాషలన్నీ అన్య భాషలే. అన్ని అన్య భాషలకు అర్థం ఉంటుంది. అన్య భాషలైన ఇతర భాషలన్నీ అర్థవంతంగా ఉన్నాయే తప్ప, అర్థం లేనిది ఒక్క పదం కూడా లేదు. అలాగే ఆది సంఘంలో మాట్లాడబడిన అన్ని అన్య భాషలకూ అర్థం ఉండేది. అర్థం లేని ఏ పదమూ ఒక పదం కాదు, అది భాష కూడా కాదు. మనం మాట్లాడే ఏ ఒక్క పదమైనా అర్థం లేకుండా ఉంటే, దానిని భాష అని చెప్పకూడదు. అలా చెప్పినట్లయితే, అది మన అజ్ఞానం అవుతుంది. అర్థం లేని ఏ ఒక్క పదమైనా, మాట అయినా అది వాగుడు అవుతుంది. ప్రియమైన వారులారా, మన మాతృభాషలో అర్థం లేని మాటను మనం అర్థం చేసుకోలేక పోతే, వాడు వాగుతున్నాడని చెబుతున్నామే! కాబట్టి, అర్థం లేకుండా, నోటికి వచ్చినట్లు మాట్లాడటం భాష కాదు, అది కేవలం వాగుడు మాత్రమే. కాబట్టి, అన్యభాష అనేది అర్థవంతమైన ఇతర భాష.

## అన్యభాష మొదట ఎక్కడ మాట్లాడబడింది?

**అపొస్తలుల కార్యములు 2 : 1 – 4**

**1 పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. ...**

### 4 అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

యేసు శిష్యులను చూసి: వాగ్దానం చేయబడిన పరిశుద్ధాత్మ పంపబడే వరకు యెరుషలేము విడిచి ఎక్కడికీ వెళ్లవద్దు అని చెప్పబడిన ప్రకారం, పెంతెకొస్తు రోజున శిష్యులందరూ ఏకమనస్సుతో మేడ గదిలో కూడి ఉన్నప్పుడు, బలమైన గాలి వీచినట్లు ఆకాశము నుండి ఒక శబ్దము కలిగింది. అప్పుడు అక్కడ కూడి ఉన్న వారిపై, దేవుడు పరిశుద్ధాత్మ వరమును పంపారు. అప్పుడు వారిలో ప్రతి ఒక్కరూ తమకు అనుగ్రహించిన వరం ప్రకారం వేర్వేరు భాషలలో మాట్లాడారు. ఈ విధంగా, అన్య భాష మొట్టమొదటిగా మేడ గదిలో పెంతెకొస్తు రోజున మాట్లాడారు.

### పెంతెకొస్తు అంటే ఏమిటి?

పాత నిబంధన కాలంలో పెంతెకొస్తు అంటే 50వ రోజు **(లేవీయకాండము 23:15-16; ద్వితీయోపదేశకాండము 16:9-12).** పులియని రొట్టెల పండుగ తర్వాత 5 0 వ రోజున పెంతెకొస్తు పండుగ జరుపుకునేవారు. ఇవి వారాల పండుగ అని పిలవబడింది. పెంతెకొస్తు అంటే, పాత నిబంధన కాలపు పులియని రొట్టెల పండుగ తర్వాత 50వ రోజే పెంతెకొస్తు పండుగ. కొత్త నిబంధనలో ఈ పండుగ అదే రోజైన యేసుక్రీస్తు పునరుత్థానమైన 50వ రోజు మరియు పాత నిబంధన వారాల పండుగ ఒకే పండుగను సూచిస్తుంది. కొత్త నిబంధన కాలంలో పెంతెకొస్తు రోజు అనేది, యేసు పునరుత్థానమైన 50వ రోజున పరిశుద్ధాత్మ కుమ్మరించబడింది. పాత నిబంధనలో చెప్పబడిన 50వ రోజు ఒక నీడ. ఆ పండుగ యొక్క నిజమే పరిశుద్ధాత్మ మనుషులపై పంపబడటము. ఈ పెంతెకొస్తు రోజున సంఘం ప్రారంభమైన రోజు.

## దేవుని మహత్యములు మాట్లాడబడెను

### అపొస్తలుల కార్యములు 2 : 5 – 11

**8 మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపుభాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే; ఇదేమి?**

యేసు ద్వారా చెప్పబడిన సత్య సువార్త నాడు వ్రాత రూపంలో లేదు. అవి పుస్తకాలుగా కూడా రాయబడలేదు. కాబట్టి, దేవుడు తన పిల్లలకు కొత్త నిబంధనను ఏర్పాటు చేసి, దానిని వారిలో నెరవేర్చడానికి చిత్తం కలిగి ఉన్నారు. ఆ రోజుల్లో లోకంలో ఉన్న అందరు భక్తి గల యూదులు యెరుషలేముకు వచ్చి ఉన్నారు. పెంతెకొస్తు రోజున 120 మంది మేడ గదిలో కూడి ఉన్నారు. అప్పుడు వారిపై పరిశుద్ధాత్మ కుమ్మరించబడింది. అప్పుడు వారు భక్తి గల యూదుల మధ్య అన్యభాషలలో మాట్లాడారు. వీరు ఎందుకు అన్యభాషలలో మాట్లాడాలి? యెరుషలేములో వచ్చి ఉన్న యూదులు 17 కంటే ఎక్కువ దేశాల నుండి పలు రకాల భాషలు మాట్లాడే ప్రజలుగా ఉన్నారు. వీరికి దేవుని మహత్యాన్ని తెలియజేసేలా గలిలయులు అన్యభాషలలో మాట్లాడారు. వారు మాట్లాడింది దేవుని మహత్యాన్ని మాట్లాడారు. చదువుకోని గలిలయుల ద్వారా మాట్లాడిన మాటలను యెరుషలేములో కూడి వచ్చిన యూదులు విన్నందువల్ల విస్తుపోయారు. ఈ విధంగా, గలిలయులు దేవుని మహత్యాన్ని మాట్లాడారు.

## అన్యభాష ఎందుకోసం ఇవ్వబడింది?

### లూకా 24 : 47 – 49

**47 యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది.**

## 48 ఈ సంగతులకు మీరే సాక్షులు
## 49 ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపు చున్నాను; మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను.

ఈ అన్యభాష ఇవ్వబడిన ఉద్దేశ్యం ఏమిటంటే, యేసు చెప్పిన ఆజ్ఞలను నెరవేర్చేలా అన్యభాష ఇవ్వబడింది. యేసు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటంటే, మారుమనస్సును పాపక్షమాపణను యెరుషలేము మొదలుకొని సమస్త జనములకు, యేసు నామమున ప్రకటించబడాలి. దీనికి శిష్యులే సాక్షులుగా ఉన్నారు. కాబట్టి, నా తండ్రి వాగ్దానం చేసినది మీకు పంపిస్తున్నాను అనే వచనం ఆధారంగా, వారు ఇతర భాషల వారికి సువార్త ప్రకటించడానికి అన్య భాషా వరం ఇవ్వబడింది. ఈ శిష్యుల ద్వారా లోకమంతా సువార్త ప్రకటించడం దేవుని ప్రణాళిక. దీనిని, నెరవేర్చడానికి చదువుకోని గలిలయుల ద్వారా, అన్య భాష మాట్లాడే వరం మొదట ఇవ్వబడింది. దీనివల్ల శిష్యులు లోకమంతా వెళ్లి సువార్తను ఇతర ప్రజల భాషల్లో ప్రకటించారు. మన దేశానికి తోమా వచ్చారు. ఆయన కేరళ ద్వారా తమిళనాడు వచ్చారు. ఎందుకోసం తోమా వచ్చారంటే, సువార్త ప్రకటించడానికే వచ్చారు. ఇక్కడంతా ఎలా యేసు గురించి చెప్పి ఉంటారు? పాపులను రక్షించడానికి యేసుక్రీస్తు లోకానికి వచ్చారు అనే విషయాన్ని, ఏ పద్ధతిలోనూ చెప్పడం సాధ్యం కాదు. కానీ, ఆ దేశంలో ఉన్న ప్రజలు మాట్లాడే భాషలో చెబితేనే తప్ప వారు అర్థం చేసుకోలేరు. కాబట్టి, దేవుడు ఆయనకు ఆ ప్రజల భాషను మాట్లాడే వరము ఇచ్చి, ఇతరులు అర్థం చేసుకునేలా మాట్లాడేలా చేశారు. ఇదిలాగే, ఇతర శిష్యులందరూ ఈ వరం ఆధారంగా సువార్తను లోకమంతా ప్రకటించారు. ఈ విధంగా, అన్యభాష సువార్త ప్రసిద్ధి కోసం దేవుని ద్వారా తన వారికి ఇది వరంగా ఇవ్వబడింది. వీరు నాడు విత్తిన

సత్య ఆహారం నేడు మన దగ్గర ఫలితాన్ని ఇస్తోంది (ప్రసంగి **11:1**).

## అన్యభాష దేవుడు ఇచ్చిన వరం

**1 కొరింథీయులకు 12 : 7 – 11**

**7 అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది.**
**11 అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు ...**

సంఘానికి ఇవ్వబడిన అన్ని వరాలూ సువార్త పరిచర్య కోసమే ఇవ్వబడ్డాయి. ఈ వరాలన్నీ ఒకే పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడ్డాయి. ఈ వరాలన్నీ అందరి ప్రయోజనం కోసం ఇవ్వబడ్డాయి. ఈ వరాలన్నీ దేవుని నామం మహిమ పరచబడేలా సువార్త పరిచర్యల కోసమే ఇవ్వబడ్డాయి. ఇక్కడ ఒక్క ఆత్మయే జరిగించుచున్నాడు అంటే, ఆత్మ ఒక వ్యక్తి కాదు. అది ఒక్క దేవుని శక్తి ద్వారా వరం ఇవ్వబడింది. ఈ వరం అందరికీ ఇవ్వబడలేదు (**1 కొరింథీయులకు 12:30**). కానీ, నేడు ఒక వర్గం వారు అన్యభాష పరిశుద్ధాత్మ ఇవ్వబడిన దానికి సూచన అని చెప్పి, అందరూ అన్యభాష మాట్లాడాలి అని చెబుతున్నారు. కానీ, పరిశుద్ధ గ్రంధం అందరూ అన్యభాష మాట్లాడే వారు కాదు అని చెబుతోంది. పైన చెప్పిన వరాలన్నీ దేవుడు తనకు ఇష్టమైన వారికి పంచి ఇచ్చాడు అని పరిశుద్ధ గ్రంధం చెబుతోంది.

## అన్యభాష దేవునితో మాట్లాడుతుందా?

**1 కొరింథీయులకు 14 : 2**

**ఎందుకనగా భాషతో మాటలాడువాడు మనుష్యులతో కాదు దేవునితో మాటలాడుచున్నాడు; మనుష్యుడెవడును గ్రహింపడుగాని వాడు ఆత్మవలన మర్మములను పలుకు చున్నాడు.**

అన్యభాషలో మాట్లాడేవాడు దేవునితో మర్మము మాట్లాడాడు అంటే, ఏ మర్మము మాట్లాడారు, దేవునితో అన్యభాషలోనే మాట్లాడాలా? ఒకడు దేవునితో మాట్లాడేటట్లయితే, మాతృభాషలో మాట్లాడే వారికి ఆయన వినడం లేదా? దేవునికి మనం మాట్లాడే మాతృభాష తెలియదా? అన్యభాషలోనే మాట్లాడాలా? భాషలను కలిగించిన వాడు దేవుడే అని **1 కొరింథీయులకు 12:28** లో చెప్పబడింది, వాడు మనుషులతో మాట్లాడక దేవునితో మాట్లాడుతున్నాడు అని పౌలు చెప్పడానికి కారణం, వారి క్రమరహితమైన పనులను తెలియజేయడానికి, వారిని వెక్కిరించినట్లు, వారు సిగ్గుపడేలా అలా చెప్పారు. ఎలాగంటే, అన్యభాష మాట్లాడేవాడు దేవునితో మాట్లాడుతున్నాడు, దానిని ఎవరూ ఎరగరు కనుక మర్మము అని వారి క్రమము లేని పనిని ఎగతాళిగా గద్దిస్తున్నారు. ఇప్పటికే పౌలు ఈ కొరింథీయులకు సిగ్గు కలిగేలా **1 కొరింథీయులకు 6:4-5** లో కూడా చెబుతున్నారు. కాబట్టి, అన్యభాషలో మాట్లాడేవాడు దేవునితో మాట్లాడటం లేదు. నిజానికి అన్యభాష ఇతర భాషలలో మాట్లాడే ప్రజల దగ్గర సువార్త చెప్పడానికే ఇవ్వబడింది తప్ప, దేవునితో మాట్లాడటానికి ఇవ్వబడలేదు. దేవుడు తన ఆలోచనలను దూరం నుండి ఎరిగిన వాడుగా ఉన్నాడు **(కీర్తనలు 139:1-4)**. కానీ, నేడు వారు దేవునితో మాట్లాడుతున్నామని చెప్పుకుంటూ, తమ్మును తామే మోసం చేసుకుంటున్నారు, ఇతరులను కూడా మోసం చేస్తున్నారు. కాబట్టి, అన్యభాష దేవునితో మాట్లాడేది కాదు. దేవుని మహత్యాన్ని ఇతర మనుషులతో మాట్లాడటానికి ఇవ్వబడింది.

## అన్యభాషలైనా నిలిచిపోవును

## 1 కొరింథీయులకు 13 : 8 – 10

### ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; ...

ప్రవచనములైనా నిరర్థకమగును అంటే, ప్రవచనం చెల్లనిది అయిపోదు. అది నెరవేరుతుంది. నెరవేరిపోతే అది ముగిసిపోతుంది. దీనినే, నిరర్థకమగును అని చెప్పబడింది. ఉదాహరణకు, యేసు కన్య గర్భాన పుడతారని యెషయాలో చెప్పబడింది. అవి యేసు పుట్టుకతో నెరవేరాయి. అంతటితో ఆ ప్రవచనం ముగింపుకు వచ్చింది. ఇదే ప్రవచనం నిరర్థకమగును అనేది. అలాగే అన్యభాష వరం కూడా ఇవ్వబడింది. కొత్త నిబంధన రాయబడక ముందు, లోక ప్రజలకు సువార్త ప్రకటించబడాలి. దీనికి అడ్డుగా ఉన్నవి ఇతర భాషలు. దానికి దేవుడు అనుసరించిన ఒక పద్ధతే ఇతర భాషల్లో మాట్లాడటము. ఈ అన్య భాషను మాట్లాడే జ్ఞానాన్ని దేవుడు వరంగా ఇచ్చి, సువార్త ప్రకటనలు జరిగాయి. కొత్త నిబంధన పుస్తకం సుమారు 100 సంవత్సరాల పాటు రాయబడింది. ఇవి రాయబడక ముందు లోకమంతా వెళ్లి శిష్యులు ప్రకటించవలసింది దేవుని ఆజ్ఞ (**లూకా 24:45-48**). దీనిని, నెరవేర్చడానికి దేవుడు తన శక్తి అయిన పరిశుద్ధాత్మ ద్వారా, అన్యభాష అయిన ఇతర భాష మాట్లాడే వరమును ఇచ్చారు. కానీ, ఈ పరిశుద్ధ పుస్తకం ఈ రోజుల్లో దాదాపు 4000 ఎక్కువ భాషలలో ఎవరి సొంత మాతృభాషలో పరిశుద్ధ గ్రంథం ఇవ్వబడిన తర్వాత, అన్యభాష మాట్లాడే వరం అవసరం లేకుండా పోయింది, అందుకే పౌలు, సంపూర్ణమైనది వచ్చినప్పుడు తక్కువైనది నిలిచిపోతుంది అన్నారు. సంపూర్ణమైనది ఏంటంటే, పరిశుద్ధ గ్రంథం. యెహోవా నియమము సంపూర్ణమైనది (**కీర్తనలు 19:7**). ఈ విధంగా, అన్యభాష వరం పూర్తిగా నిలిచిపోయింది. ప్రవచనాలు

కూడా నెరవేరి నిలిచిపోతాయి. కాబట్టి, సంపూర్ణమైన పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడిన దానికంటే మించి, ఏ అన్యభాష లేదు. ఏ ప్రవచనము లేదు. అంతా ఇప్పటికే పరిశుద్ధ గ్రంథంలో రాసి ముగించబడింది (**యెషయా 34:16**).

## కొరింథీ సంఘం నేపథ్యం

విభేదాలతో నిండిన సంఘం – **1 కొరింథీయులకు 1:11-13**

శరీర సంబంధులు – **1 కొరింథీయులకు 3:1-4**

నైతిక విలువల లేని వారు – **1 కొరింథీయులకు 5:1-2**

సహోదరునికి విరోధమైన వారు – **1 కొరింథీయులకు 6:1-11**

భోజనం ద్వారా సహోదరుడిని చెరిపే వారు – **1 కొరింథీయులకు 8:8-13**

అన్యభాష గందరగోళం గలవారు – **1 కొరింథీయులకు 14:23**

సంఘంలో స్త్రీల ఆధిపత్యం – **1 కొరింథీయులకు 14:34-35**

పునరుత్థానం లేదనే వారు – **1 కొరింథీయులకు 15:12-17**

ఇటువంటి గందరగోళాలతో నిండినదిగా కొరింథీ సంఘం కనిపించింది. ఈ కొరింథీ పట్టణం గ్రీకు దేశానికి చెందిన అకాయా అనే ప్రాంతంలో ఉండేది. ఈ కొరింథీ పట్టణం మూడు ఓడరేవులు కలిగిన వ్యాపార పట్టణం. ఇక్కడ పలు దేశాలకు చెందిన వారు, పలు మతాలకు చెందిన వారు జీవించే వారు. వీరు విలాసవంతమైన జీవితానికి ప్రాధాన్యత ఇచ్చే వారు. ఇక్కడ అనేక ఆరాధన మందిరాలు, దేవతల ఆరాధన స్థలాలు, విగ్రహారాధనలు నిండి ఉండేవి. కానీ, ఈ 'కొరింథీయులు తప్పుడు పనులకు మాదిరిగా ఉండేవారు' అని వాడుకలో ఉండేది. ఇటువంటి అక్రమాలకు పేరుగాంచిన కొరింథీ పట్టణపు సంఘం యొక్క మాదిరిని నేటి క్రైస్తవులు

అలాగే అమలు చేయాలని కోరుకుంటున్నారు. దీనినే, మాదిరిగా కూడా తమకు పెట్టుకున్నారు.

## కొరింథీ సంఘపు అన్యభాష

**1 కొరింథీయులకు 14 : 5 – 20**

**8 మరియు బూర స్పష్టము కాని ధ్వని ఇచ్చు నప్పుడు యుద్ధమునకెవడు సిద్ధపడును?**

**9 ఆలాగే మీరు స్పష్టమైన మాటలు నాలుకతో పలికితేనే గాని పలికినది ఏలాగు తెలియును? మీరు గాలితో మాటలాడు చున్న ట్టుందురు.**

**10 లోకమందు ఎన్నో విధములగు భాషలున్నను వాటిలో ఒకటైనను స్పష్టము కానిదై యుండదు.**

**18 నేను మీ యందరికంటె ఎక్కువగా భాషలతో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించెదను.**

**19 అయినను సంఘములో భాషతో పదివేల మాటలు పలుకుటకంటె, ఇతరులకు బోధకలుగునట్లు నా మనస్సుతో అయిదు మాటలు పలుకుట మేలు.**

కొరింథీ సంఘంలో అన్యభాష మాట్లాడలేదు. వారు కూడా వీళ్ల లాగే వాగారు. కాబట్టి, అన్యభాష క్షేమాభివృద్ధి కలిగించేలా, దాని అర్థాన్ని తెలియజేయాలి. అలా తెలియజేయకపోతే ఎటువంటి మర్మమో, ప్రవచనమో అన్య భాషలో దానిని మాట్లాడటం వ్యర్థం అని, అది ప్రయోజనం లేనిదని చెప్పబడింది. అందుకే స్పష్టమైన మాటలు మాట్లాడండి అన్నారు. వారు మాట్లాడింది భాష కాదు. ఎందుకు భాష కాదు అంటే, వారు మాట్లాడిన దానిలో అర్థం లేదు. అది భాష కూడా కాదు. కేవలం వాగుడు మాత్రమే. దీని గురించి వారు అర్థం చేసుకోవడానికి సంగీత వాయిద్యాల శబ్దాలను

చూపిస్తున్నారు. ప్రతి వాయిద్యం ప్రతి శబ్దాన్ని ఇచ్చేలాగే, ప్రతి భాష ఉంటుంది. సంగీత వాయిద్యాలన్నీ ఒకే శబ్దంగా ఉంటే, అది ఏ వాయిద్యం వాయించబడుతుందో తెలియదు. బూర దాని శబ్దాన్ని ఇవ్వకపోతే, ఎవరు యుద్ధానికి సిద్ధం కాగలరు, యుద్ధాన్ని ఆపే శబ్దము, యుద్ధాన్ని ప్రారంభించే శబ్దము తేడా లేనిదైతే, అది ఎంత ప్రమాదకరంగా ముగుస్తుందో, అలాగే, అన్యభాష అని చెప్పి, ఏదేదో వాగటం కూడా ఆత్మీయ జీవితానికి ప్రమాదకరంగా మారిపోతుంది. ఈ విధంగా, కొరింథీ సంఘంలో జరిగిన ఏ తప్పిదాన్ని పౌలు గద్దించారో, అదే తప్పిదం నేడు అనుసరించబడుతోంది.

## పౌలు దూత భాష మాట్లాడారా?

**1 కొరింథీయులకు 13 : 1**

**మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును.**

పౌలు అనేక మనుషుల భాషలను, దూతల భాషలను మాట్లాడినను అని చెబుతున్నారు. ఆయన దూతల భాషలను మాట్లాడాను అని చెప్పలేదు. మాట్లాడినను అని మాత్రమే చెబుతున్నారు. ఎందుకోసం చెప్పారు అంటే, నేను మాట్లాడటం కంటే ప్రేమలో నడుచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంకా నేను ఇతర భాషల్లో మాట్లాడటం కంటే, వారి సొంత భాషలో మాట్లాడటం ఎంతో అర్థవంతంగా ఉంటుంది అని చెప్పారు. ఆయన ఇవన్నీ మాట్లాడటానికి కారణం, అంత గందరగోళంగా అక్కడ అన్య భాష అనే పేరుతో వాగుతూ ఉండిరి. కాబట్టి, అన్య భాష ఇవ్వబడిన ఉద్దేశ్యం వారు ఎరుగనందువల్లనే, దానిని ఒకడు అర్థం చెప్పాలి అని కూడా చెప్పారు. కానీ, అర్థం చెప్పినట్లు ఈ రోజుల్లో నకిలీగా దానిని అమలు చేస్తున్నారు. ఎలాగంటే, ఒకడు అన్య భాష అనే పేరుతో కొన్ని పదాలను వాగుతాడు.

కానీ, అనువదించేవాడు రకరకాలుగా చెబుతాడు. ఈ విధంగా, నేడు మాట్లాడేదానికీ, వివరణకీ సంబంధం లేకుండా వాగుతూ ఉండటాన్ని ప్రవచనం అని చెప్పి గర్వపడి, తనను తాను మోసం చేసుకుంటూ, ఇతరులను మోసం చేస్తున్నారు. దేవుడు వీరికి మాతృభాషలో చెప్పడా? అలా మాతృభాషలో తెలియజేయడం కదా ఆరోగ్యకరమైనది. ఇలా వారు ఏవేవో నోటికి వచ్చినట్లు వాగి, దానికి వ్యాఖ్యానం చెప్పడం ఎలా ఉందంటే, మందును ఒకరు ఉపయోగించడం కోసం, మొదటిగా వ్యాధిని కలిగించే మందును తిని, వ్యాధి వచ్చిన తర్వాత, వ్యాధి నుండి విముక్తి పొందడానికి మందు తిన్నట్లు అవుతోంది. వీరి భాష, వీరి వివరణ ఈ విధంగా ఉన్నాయి. అన్య భాషలో మాట్లాడే దేవునికి మాతృభాషలో మాట్లాడటం తెలియదా? కాబట్టి, నేడు మాట్లాడే భాషలు భాషలూ కావు. వారు దానికి ఇచ్చే వివరణ వివరణలూ కావు. అంతా మాయ.

## అన్యభాష ఎవరికి సూచన?

### 1 కొరింథీయులకు 14 : 22 - 28

**22 కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు అవిశ్వాసులకే సూచకమైయున్నవి. ప్రవచించుట అవిశ్వాసులకు కాదు విశ్వాసులకే సూచకమై యున్నది.**

అన్య భాష విశ్వాసులకు సూచన కాదు, అది అవిశ్వాసులకు సూచనగా ఉంది. ప్రవచనము విశ్వాసులకు సూచనగా ఉంది. ఇలా ఉండగా అందరూ అన్య భాష అనే పేరుతో మీరు వాగుతూ ఉంటే, లోపలికి వచ్చే అవిశ్వాసి మిమ్మల్ని పిచ్చివాళ్ళు అని చెబుతాడు, ఇవన్నీ తెలిసిన తర్వాత కూడా, నేడు ఇలా మాట్లాడే వీరు పిచ్చివాళ్ల లాగే ఉన్నారని పరిశుద్ధ గ్రంథం చెబుతోంది. కానీ, నేడు అవిశ్వాసులకు సూచనగా ఉన్న

అన్య భాషను ఒకడు మాట్లాడకపోతే, అతనికి పరిశుద్ధాత్మ లేదు అని చెప్పి, అన్య భాష విశ్వాసులకు సూచన అని చెప్పడాన్ని, పరిశుద్ధ గ్రంథం అంగీకరించదు. ఎలాగంటే, అన్యభాష కూడా నిలిచిపోయిన తర్వాత, ఎలా పరిశుద్ధాత్మ పొందిన దానికి, అవి సూచనగా ఉండగలవు? ఇలా చెబుతున్న వారు సూచనను విశ్వసిస్తున్నారే తప్ప, సత్యాన్ని విశ్వసించే వారు కాదు. ఈ విషయంలో కూడా వీరు కళ్లు పోయిన గుడ్డివారిలా కనిపిస్తున్నారు. దీనిని కూడా పరిశుద్ధ గ్రంథం చెప్పే దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. దేవుడే వీరి కళ్లు తెరచును గాక. ఇలాగే మాట్లాడే వారైతే, మీరు మాత్రమే విడిగా మాట్లాడుకోండి అని పౌలు చెప్పారు. దీనిని ఆయన చెప్పడానికి కారణం పైన చెప్పినట్లు పిచ్చివాళ్ళు అని చెబితేనైనా వీరు సిగ్గుపడి మారుతారని భావించి ఇలా చెబుతున్నారు. కానీ, వీరు దానిని పట్టుకొని, నేడు కూడా అన్యభాష అని చెప్పి ఏవేవో కలవరిస్తున్నారు. కాబట్టి, అన్యభాష విశ్వాసులకు సూచన కాదు. అది అవిశ్వాసులకు సూచనగా ఉందే తప్ప, విశ్వాసులకు సూచన కాదు. చివరగా అన్యభాషను గురించి పౌలు రాసేటప్పుడు, మీలో ఒకడు ప్రవక్త అని, ఆత్మను పొందినవాడు అని అనుకుంటే, నేను రాసినవి ప్రభువు ఆజ్ఞ అని ఒప్పుకోండి. నేను చెప్పవలసింది చెప్పేశాను. మీకు ఎలా అనిపిస్తే అలాగే చేయండి. మీరు ఏది చేసినా మర్యాదగాను క్రమముగాను చేయండి అని చెప్పి ముగిస్తున్నారు (**1 కొరింథీయులకు 14:37-40**).

## పెంతెకొస్తు వారి అన్యభాష

నేడు పెంతెకొస్తు సంఘం వారు అన్య భాష అంటే పరిశుద్ధాత్మ అని, ఈ భాష మాట్లాడని వారు పరిశుద్ధాత్మను పొందుకోలేదని, ఈ అన్య భాష మాట్లాడని వారిని చిన్నచూపు చూసే వారుగానూ, వారికి సంఘంలో ఎటువంటి బాధ్యతలు ఇవ్వడం లేదు. ఈ అన్య భాష మాట్లాడే వారు ఏదేదో

నోటికి వచ్చినట్లు వాగి శబ్దం చేస్తూ గొడవ చేస్తున్నారు. వీరిని అడిగితే పెంతెకొస్తు రోజున పరిశుద్ధాత్మ ఇవ్వబడినప్పుడు అక్కడ గొప్ప శబ్దం కలిగింది. ఇంకా వారు క్రొత్త మద్యముతో నిండిన వారని పరిశుద్ధాత్మ పొందిన వారిని చెప్పారు. అలాగే మేము కూడా పరిశుద్ధాత్మతో నిండినప్పుడు అదే స్థితి మాకు కూడా. కాబట్టి, మేమే పరిశుద్ధాత్మను పొందిన వారమని గర్వపడుతూ, ఇతరులను చిన్నచూపు చూసే వారుగా ఉన్నారు. ఈ రోజుల్లో ఇతర సంఘాల వారికి కూడా అంటుకునేంతగా అవి ప్రసిద్ధి చెందాయి. కానీ, దాని నిజం ఏమిటంటే, అది అబద్ధం. ఆ అబద్ధాన్ని నమ్మేలా కఠినమైన వంచనను దేవుడు వారి లోపలికి పంపారు (**2 థెస్సలొనీకయులకు 2:10-12**). వీరు రక్షించబడటానికి సత్యంపై ఉన్న ప్రేమను వారు అంగీకరించకుండా పోయినందున, ఇలా జరుగుతుంది. కాబట్టి, వీరు సత్యాన్ని విశ్వసించకుండా, సూచనలో సంతోషించే వారుగా ఉన్నారు.

## నిలిచిపోయిన దానిని పొందడానికి శిక్షణ

పౌలు పిచ్చివాళ్లు అని చెప్పే విషయం అంటుకునే విధానం ఎలాగంటే, ఎక్కువ శబ్దంతో వాయిద్యాలను వాయించి, అతి వేగంగా పాటలను పాడి, చప్పట్లు కొట్టి, వాటి మధ్యలో హల్లెలూయ స్తోత్రం, ప్రైజ్ ద లార్డ్ ఇటువంటి పదాలను వేగంగా చెప్పేలా చేసి, మిమ్మల్ని ఆత్మకు అప్పగించుకోండి. అప్పుడే ఆత్మ మీ దగ్గరకు వస్తారు అంటున్నారు. దీనికి తమను తాము లోబర్చుకునే వారు నోరు తిరగక ఏదేదో మాట్లాడుతున్నారు. దీనివల్ల వీరు పరిశుద్ధాత్మ వచ్చేశారని, వీరే పరిశుద్ధాత్మను పొందిన వారని చెబుతున్నారు. ఇలా చెప్పబడిన దానిని నమ్మి తమను తాము దాని కోసం అప్పగించుకొని, సిగ్గులేని పనిని చేయడానికి, సిగ్గుపడని వారిని ఈ వాగుడు అంటుకుంటుంది. ఇది సాతాను తంత్రము. ఇది ఎలా తంత్రం అంటే, ఇతర మత ఆరాధనల్లో జరిగేది కూడా,

ఇదే శబ్దమున్న చప్పుడులతో వారూ ఆడి పాడి, దేవుడు పని చేసినట్లు చెబుతున్నారు. ప్రియమైన వారులారా వారు దేవుడు పేరుతో ఆడుతున్నారు, వీరు పరిశుద్ధాత్మ పేరుతో ఆడుతున్నారు. వీరికీ, వారికీ తేడా లేదు. ఇది కొంతమందికి ఎందుకు రావడం లేదు అంటే, వీరు ఈ విషయంలో, తాను నకిలీగా పని చేయడానికి ఇష్టపడకుండా, ఇది దేవుని ద్వారా అనుగ్రహించబడేది కనుక, స్వతహాగా ఏదీ మాట్లాడటానికి ఇష్టపడకుండా, దేవుడే మాట్లాడిస్తారని వారు నమ్ముతారు, ఇంకా తనను ఈ ఆటకు అప్పగించుకోవడానికి సిగ్గుపడతారు. అందువల్ల వారికి ఇవి రావు. కాని, దీనిని పొందుకోని వారిని పాపిగా ఉన్నందువల్ల ఇవి అతనికి దక్కలేదని పక్కన పెట్టేస్తారు. మీరు దీనిని పొందుకోవాలంటే, పరిశుద్ధంగా ఉండాలి. ఒకడు పరిశుద్ధంగా ఉండాలంటే, పరిశుద్ధాత్మ బలంతోనే సత్య వచనం ద్వారా పరిశుద్ధం కాగలడు (**యోహాను 17:17**). ఒకడు స్వప్రయత్నంతో మంచివాడు కాగలడు. కానీ, పరిశుద్ధుడు కాలేడు. అతన్ని పరిశుద్ధునిగా చేసేవాడు దేవుడే. ఎవరూ స్వప్రయత్నంతో పరిశుద్ధ గ్రంధం చెప్పే పరిశుద్ధత పొందలేరు. వీరు చెప్పే పరిశుద్ధాత్మ ఎందుకోసం వీరు పొందాలి? అనే ఉద్దేశ్యం కూడా వారు ఎరుగనందువల్ల, పరిశుద్ధత ఉంటేనే అన్యభాషను పొందుకోగలరని చెబుతున్నారు. కాబట్టి, వీరు చెప్పే పరిశుద్ధతకూ, అన్యభాషకూ, దేవుని ద్వారా ఇవ్వబడే పరిశుద్ధతకూ, పరిశుద్ధాత్మకూ ఎటువంటి సంబంధం లేదు.

## అనువాదానికి ఉపయోగపడని అన్యభాష

దేవుడు మనిషిని గురించిన తన అన్ని ప్రణాళికలను పరిశుద్ధ గ్రంధంలో రాసి ఉంచారు. అందులో పాత నిబంధన హెబ్రీ భాషలోనూ, కొత్త నిబంధన గ్రీకు భాషలోనూ రాయబడింది. కానీ, లోకంలో వేల కొద్దీ భాషలు కనిపిస్తున్నాయి. ఈ ప్రజలకు కూడా వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి, దాని

ద్వారా వారు నిత్యజీవాన్ని పొందుకోవడానికి, దానిని చదివి తెలుసుకోవడానికి బైబిల్ అనువదించవలసిన అవసరం కలిగింది. కానీ, ఈ పరిశుద్ధ పుస్తకాన్ని అనువదించిన అనువాదకులు ఎవరూ, అన్య భాష అనే వరం పని చేసి అనువదించలేదు. వారు వీరు చెప్పే అన్య భాష అనేది మాట్లాడనూ లేదు. వాక్యాన్ని అనువదించడానికి వారు అన్య భాషలను నేర్చుకొని, మన తెలుగు భాషలో వాక్యాన్ని అనువదించారు.

## బైబిల్ తెలుగు భాషలోనికి వచ్చిన విధం

బెంజమిన్ షుల్ట్ (1727లో నూతన నిబంధన మరియు 1732లో పాతనిబంధన) మరియు ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన స్కాట్లాండ్ ఆఫీసర్ కెప్టెన్ జేమ్స్ డాడ్స్ బైబిల్ ను తెలుగులోనికి మొట్టమొదట అనువదించారు. కానీ, బెంజమిన్ షుల్ట్ అనువాద ప్రతి జర్మనీలోని హాలేకు ప్రచురణ నిమిత్తం వెళ్తుండగా పోయినది. కెప్టెన్ జేమ్స్ అనువాదం ఆయన అకాల మృతితో ముద్రణ కాలేదు.

బ్రిటిష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటీ (BFBS) కలకత్తాలో అడుగుడిక 1811వ సంవత్సరములోనే సిరంపూర్ మిషనరీ త్రయం బైబిల్ ను తెలుగు భాషలోనికి అనువదించుట ముగించారు. 1812లో తెలుగు బైబిల్ ముద్రితమైనది కానీ ఘోర అగ్నిప్రమాదంలో దాని రాత ప్రతి, ముద్రిత ప్రతి మరియు టైప్ సెట్ కాలిపోయాయి. అనువాద ప్రక్రియను మరలా చేసి 1818లో క్రొత్త నిబంధనను ముద్రించారు. మూడు సంవత్సరాల తరువాత పాత నిబంధనలోని మొదటి ఐదు పుస్తకాల ముద్రణ చేశారు.

మరో ప్రక్క ఇతర మిషన్లకు చెందిన వారు కూడా తెలుగు అనువాదములు చేశారు. 1818లో ఆనంద రాయర్ సహకారంతో CMS కు చెందిన జార్జి క్రేన్, అగస్టస్ డెస్ గ్రన్జస్ మరియు ఎడ్వర్డ్ ప్రిచట్లు క్రొత్త

నిబంధనను అనువదించారు. 1854 – 1857 మధ్యకాలంలో ప్రిచట్, గోర్డన్ మరియు R.D. జాన్సన్లు పాతనిబంధనను అనువదించారు. ఈ తర్జుమాల ప్రతిని BFBS వారు సంపాదించి మద్రాసు అగ్గిలరీ ద్వారా 1860లో తెలుగు బైబిల్ ముద్రించారు.

ఇంత కష్టపడి పరిశుద్ధ గ్రంధాన్ని తెలుగు లోనికి అనువదించారు. ఈ అన్యభాష నిలిచిపోకుండా ఉంటే, దానిని వారు అనువదించడానికి సులువుగా ఉండేది కదా. ఎందుకు అవి ఇక్కడ పని చేయలేదు? కాబట్టి, అన్య భాష అనే వరం, ఆది అపొస్తలుల కాలంలో సువార్త ప్రకటన కోసం ఇవ్వబడి పని చేసింది. అవి వేరే దేనికీ ఇవ్వబడలేదు. నేడు అవి పూర్తిగా నిలిచిపోయాయి. కాబట్టి, నిలిచిపోయిన అన్య భాషను మనం వెతికి మోసపోకుండా, మన మాతృభాషలో ఇవ్వబడిన పరిశుద్ధ గ్రంధాన్ని పరిశీలించి చూద్దాం.

## నిలిచిపోయినది మరలా వచ్చిన విధానం

నిలిచిపోయిన అన్యభాష క్రైస్తవులలోని ఒక విభాగమైన పెంతెకొస్తు వారిని మొదట అంటుకుంది. 1 9 వ శతాబ్దపు ఆరంభంలో ఏర్పడిన పెంతెకొస్తు సంస్థ వారి దగ్గర ఈ భాష మాట్లాడే అలవాటు కనిపించలేదు. తర్వాతి రోజుల్లోనే ఇవి ఏర్పడ్డాయి. నేడు వీటిని ఎక్కువగా మాట్లాడేలా వీరు ఇతరులను ప్రోత్సహిస్తున్నారు. ఈ భాష మాట్లాడటానికి నేడు వారికి ఉపయోగపడే ఆయుధం వేగంగా చప్పట్లు కొట్టడం, వేగంగా పాడటం, సంగీత వాయిద్యాల శబ్దాలు. వీటి వల్ల అన్య భాష అనే వాగుడు వారికి సునాయాసంగా అంటుకుంటోంది. ఈ విధంగా, వారు వచనాలకు విరుద్ధంగా పని చేయడానికి కారణం వాక్య పరిశోధన లేకపోవడమే కారణం. ఈ విధంగా, నిలిచిపోయిన అన్య భాష అనే నకిలీ మాట వారిలోకి ప్రవేశించింది. ఇవి ఎలా

వీరిని అంటుకున్నాయి అంటే ఈ సంస్థ ప్రారంభించబడి సుమారు ఎనిమిది సంవత్సరాల తర్వాత అమెరికాలో ఒక పెంతెకొస్తు సంఘపు కూటాల్లో ఉత్సాహపు శిఖరాగ్రంలో ఒక స్త్రీ ఏదో వాగింది, దీనిని వారు ఆది అపొస్తలుల కాలంలో వచ్చిన పరిశుద్ధాత్మ ఈ స్త్రీలో పని చేసి, ఆమె అన్య భాషలో మాట్లాడింది అని చెప్పబడింది. ఆమె మాట్లాడిన మాటలు చైనా భాష మాట్లాడినట్లు చెప్పబడింది. కానీ, ఆమె మాట్లాడిన మాటలకు నేటికీ అర్థం కనుగొనలేకపోయారు. అది అన్యభాష కానందువల్ల దానికి అర్థం కూడా లేదు కానీ అన్యభాషకు అర్థం ఉంటుంది. ఇక్కడ మాట్లాడిన మాటలకు అర్థం లేదు. అన్య భాషకు అర్థం చెప్పకపోతే సంఘంలో మాట్లాడకూడదు అనే వచనానికి వ్యతిరేకంగా ఇక్కడ ప్రారంభమైనదే నకిలీగా మారిపోయింది. ఈ విధంగా, పెంతెకొస్తు సంఘాలలో ఈ నిలిచిపోయిన అన్యభాష అనే వాగుడు మరలా ప్రజలను అంటుకుంది. పరిశుద్ధ గ్రంథంలో ఇంత స్పష్టంగా నిలిచిపోయిన అన్య భాషలను గురించి చెప్పబడినప్పటికీ, ఈ ప్రపంచ దేవుడైన సాతాను వారి మనో నేత్రాలకు గుడ్డితనం కలుగజేశాడు (**2 కొరింథీయులకు 4:4**). వాడు గుడ్డితనం కలుగజేసిన ఫలితమే, మరలా నిలిచిపోయిన అన్య భాష అనే వాగుడు పెంతెకొస్తు వారిని పట్టుకుంది. కాబట్టి, ప్రియమైన వారులారా, ఇటువంటి నకిలీ సాతాను తంత్రాలను వదిలి ఎప్పటికీ నిలిచిపోని వరమైన ప్రేమతో సత్యాన్ని చేపట్టి శిరస్సైన క్రీస్తులో ఎదుగుదాము (**ఎఫెసీయులకు 4:14-15**). నిలిచిపోయిన అన్య భాషా వరమును మనం కోరుకున్నట్లయితే, అది సత్యానికి విరుద్ధమైనది. దానివల్ల దేవునిని ఆయన ప్రణాళికలను తెలుసుకోలేము. అది కేవలం మాయ. దానిని దేవుడు నేడు ఇవ్వడం లేదు. దానిని పరిశుద్ధ గ్రంథం అంగీకరించడం లేదు. కాబట్టి, మనం వేద వచనం ద్వారా ప్రేమలో ఎదుగుదాము గాక.

## యోహాను 8 : 32

**అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా**

## యోహాను 17 : 17

**నీ వాక్యమే సత్యము.**

దేవునికి అనుకూలమైన ఉపవాసం చేసేలా దేవుడే మనలో ప్రతి ఒక్కరికి కృప అనుగ్రహించి, మోసపరచే ఉపదేశాల నుండి మనల్ని కాపాడును గాక!

# ఆమెన్




# పరలోక దేవ మినిస్ట్రీస్



## సమర్పించు

## Free Bible Study (Telugu)

మరింత సమాచారం కోసం సంప్రదించగలరు.

+91 730 53 53 23 5 freebiblestudytelugu@gmail.com